WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-12-2025



2

## వంగవీటి మోహనరంగ వర్ధంతి

వంగవీటి మోహనరంగా వర్ధంతిని పురస్కరించుకుని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు.

# ఖమ్మం ఫైనాన్స్ మాఫియా నయా దందా

## ఖమ్మంలో బరితెగిస్తున్న వడ్డీ వ్యాపారులు

- అప్పు తీర్చినా దక్కని ఆస్తులు
- 14 కోట్ల భూమి స్వాహాకు కుట్ర
- రాజకీయ అండతో బాధితులపై దాడులు
- నాటి రంగనాథ్ మార్క్ 'ఉక్కుపాదం' మళ్ళీ అవసరమా?




8

ఖమ్మం బ్యూరో, మహా

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలకే కాదు.. ఇప్పుడు ఆర్థిక నేరాలకు కూడా అడ్డాగా మారుతోంది. "అవసరానికి అప్పు ఇస్తాం.. ఆస్తి రాసివ్వండి.. తీర్చాక తిరిగి ఇస్తాం" అంటూ నమ్మబలికి, అమాయకుల ఆస్తులను మింగేస్తున్న 'ఫైనాన్స్ కొండచిలువలు' నగరంలో రాజ్యమేలుతున్నాయి. రిజిస్ట్రేషన్ పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందాలో తాజాగా 14 కోట్ల రూపాయల విలువైన భూమి చిక్కుకోవడం సంచలనం సృష్టిస్తోంది. సాధారణంగా ఎవరైనా అప్పు తీసుకుంటే ఆస్తులను తాకట్టు పెట్టుకుంటారు. కానీ, ఖమ్మం నగరంలోని కొంతమంది ఫైనాన్సియర్లు కొత్త పంథాను ఎంచుకున్నారు. అప్పు ఇచ్చే ముందే సదరు ఆస్తిని తమ పేరు మీద 'సేల్ డీడ్' (అమ్మకం పత్రం) చేయించుకుంటున్నారు.

### బాధితులపై ఎదురుదాడి

తాజా సమాచారం ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన ఒక కుటుంబం తమ ఆర్థిక అవసరాల కోసం ఒక బడా ఫైనాన్సియర్‌ను ఆశ్రయించింది. తమకున్న 14 కోట్ల రూపాయల విలువైన భూమిని తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నారు. ఇటీవల బాధితులు అప్పు మొత్తాన్ని పూర్తిగా చెల్లిం చినప్పటికీ, సదరు ఫైనాన్సియర్ ఆ భూమిని తిరిగి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాడు.

### తాలిబొట్లు లాక్కున్న చరిత్ర

సదరు ఫైనాన్సియర్ ఆగడాలు ఇక్కడితో ఆగిపోలేదు. గతంలో అప్పులు చెల్లించలేని బాధితుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించినట్లు రికార్డులు ఉన్నాయి. అప్పు వసూలు కోసం బాధితుల ఇళ్ళపై పడి, వారి భార్యల మెడలో ఉన్న తాలిబొట్లను సైతం బలవంతంగా లాక్కున్న హేయమైన చరిత్ర ఇతనిపై ఉంది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తి ఇప్పుడు రాజకీయ అండతో మరిన్ని అక్రమాలకు పాల్పడుతుండటం గమనార్హం.



2

## రైతుల పట్ల నిర్లక్ష్యమా?

దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వని చందంగా ఉంది ఓ సోసైటీ అధికారి పనితీరు.. ప్రభుత్వం భూమికి పాస్ పుస్తకం ఇచ్చినప్పటికి, సోసైటీలో సభ్యత్వానికి అర్హత కల్పించే విషయంలో ఆ అధికారి నిర్లక్ష్యం వస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



5

## కొండెక్కిన చికెన్ ధరలు

చికెన్ ధరలు కొండెక్కాయి.. ఎవరు ఊహించని విధంగా ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.. కార్తీక మాసంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలు, కార్తీక మాసం అయిపోయిన తరువాత రోజుకో తరహాలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి.



## శ్రీ రామ అవతరాంలో

శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్సవాలు భద్రాచలం లో కన్నులపండుగగా సాగుతున్నాయి. రోజుకొక అవతారంలో భద్రాద్రి శ్రీ సీత రామా చంద్ర స్వామి వారు దర్శనమిస్తున్నారు.

7

# రైతుల పట్ల నిర్లక్ష్యమా? రెండేళ్లైన సభ్యత్వం ఇవ్వరా?

- రైతులకు అన్యాయం చేస్తున్న సొసైటీ అధికార
- పాస్ పుస్తకంతో దరఖాస్తు చేసుకున్నప్పటికి సొసైటీ సభ్యత్వమివ్వరా..?

**దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వని చందంగా ఉంది ఓ సొసైటీ అధికారి పనితీరు.. ప్రభుత్వం భూమికి పాస్ పుస్తకం ఇచ్చినప్పటికి, సొసైటీలో సభ్యత్వానికి అర్హత కల్పించే విషయంలో ఆ అధికారి నిర్లక్ష్యం వస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. సభ్యత్వం ఇవ్వమని దరఖాస్తు చేసుకున్న రైతులకు ఆ అధికారి పనితీరు వల్ల నిరాశే ఎదురవుతుంది.. సభ్యత్వం కోసం వేయ్యికండ్లతో ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్, పాలక సభ్యులు, అధికార పార్టీ నాయకులు చెప్పినప్పటికి ఆ అధికారి పనితీరు మారడం లేదు.. ప్రభుత్వం వచ్చి రేండేళ్లు అయినప్పటికి ఆ అధికారి పనితీరు పాత చింతకాయ పచ్చడి తరహాగానే ఉంది.. ఇంతకు ఆ అధికారి ఎవరు..? రైతుల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాడో ఈ కథనంలో చూద్దాం..**

కూసుమంచి, మహా

రైతుల పట్ల ఓ అధికారి నిర్లక్ష్యం అంతా.. ఇంతా కాదు.. పదినిమిషాలలో అయిపోయే పనికి రెండేళ్ల నుంచి పైల్ ను పక్కన పెట్టే అంతా నిర్లక్ష్యం ఆ అధికారిది.. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండి సొసైటీలో సభ్యత్వ కల్పించమని దరఖాస్తు చేసుకున్నప్పటికి ఏళ్ల తరబడి ఫైల్ ను పక్కన పెట్టేసిన అధికారి పనితీరుకు అద్దం పడుతుంది.. దీంతో రైతులు సభ్యత్వానికి నోచుకోలేకపోతున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలంలోని చేగొమ్మ ప్రాథమిక సహకార పరపతి సంఘం పరిధిలోని ఐదు గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులు ఆ సంఘంలో సభ్యత్వం కల్గి ఉంటారు. రుణాలు, ఎరువులు, విత్తనాలను సబ్సిడి ద్వారా వచ్చే వాటిని ఆ సొసైటీ ద్వారా రైతులు పొందుతున్నారు. అయితే కచ్చితంగా రైతులు ఆ సొసైటీలో సభ్యత్వం కల్గి ఉండాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఎన్నికల్లో ఓటు హక్కు కావాలన్నా, పోటీ చేయాలనుకున్న, సబ్సిడీ కావాల్సిన, రుణాలు తీసుకోవాలి అంటే కచ్చితంగా రైతులు ఆ సహకార పరపతి సంఘంలో సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుంది.. అందుకే ప్రతి ఒక్క రైతుకు ముందుగా అధికారులు సభ్యత్వం ఇచ్చిన తరువాత రుణాలను మంజూరు చేస్తారు. అయితే చేగొమ్మ సొసైటీ అధికారి మాత్రం కొంత మంది రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఉండి, సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకుంటే పది నిమిషాలలో ఆ




రైతులకు సభ్యత్వం ఇవ్వోచ్చు.. కొంత బిజీగా ఉంటే ఒక రోజు, లేదా రెండు మూడు రోజుల్లో సభ్యత్వాన్ని ఇవ్వాల్సి ఉంటుంది.. కానీ చేగొమ్మ సొసైటీ అధికారి మాత్రం కొంత మంది రైతులకు ఏళ్ల తరబడి సభ్యత్వాలు ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. జీళ్ళచెరువు, చేగొమ్మ, కేశ్వాపురం గ్రామాలకు చెందిన కొంత మంది రైతులు సొసైటీలో సభ్యత్వం కోసం గత రెండేళ్ల క్రితం నుంచి దరఖాస్తు చేసుకుంటున్నప్పటికి వాళ్లకు సభ్యత్వాలు ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలతో సహా ప్రతి ఆరు నెలలకోసారి దరఖాస్తు చేసుకుంటున్నప్పటికి ఆ అధికారి రైతులకు సభ్యత్వాలు ఇవ్వడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## మంత్రి మాట పెడచెవిన పెట్టిన అధికారి...?

**సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు సభ్యత్వాల విషయంలో సొసైటీ అధికారి నిర్లక్ష్యాన్ని రైతులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం క్యాంఫ్ కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డికి గత ఆరు నెలల క్రితం చెప్పారు. దీంతో స్పందించిన మంత్రి, దయాకర్ రెడ్డి సంబంధిత అధికారికి పోన్ చేసి సభ్యత్వాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికి ఆ అధికారి ఇఫ్పటి వరకు సభ్యత్వాలు ఇవ్వలేదు. ఇదే విషయాన్ని రైతులు సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు చెప్పగా, స్పందించి తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని ఆ అధికారికి ఆదేశించారు. అయినప్పటికి ఆ అధికారి పెడచెవిన పెట్టేశారు. సభ్యత్వం ఇవ్వాలంటే తీర్మాణం చేయాలని, తీర్మాణానికి సభ్యులు రావడం లేదని సాకూలు చెప్పి వదిలేస్తున్నారని పలువురు రైతులు చెబుతున్నారు. ఇన్నేళ్ళ లో సొసైటీకీ సభ్యులు రాలేదా, సభలు , మీటింగ్ లు జరగలేదా..? అనే సందేహాలు నెలకొన్నాయి.**

## స్పెషల్ ఆఫీసర్ పట్టించుకుంటారా..?

**తెలంగాణ ప్రభుత్వం సొసైటీల పాలక వర్గాన్ని రద్దు చేసి నూతనంగా స్పెషల్ ఆఫీసర్లకు బాధ్యతలను అప్పగించింది. ఈ విషయం తెలుసుకున్న రైతులు స్పెషల్ ఆఫీసర్ కు పోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో స్పందించిన స్పెషల్ ఆఫీసర్ రైతులకు హామి ఇచ్చారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు కచ్చితంగా సభ్యత్వాన్ని ఏర్పాటు చేస్తామని హామినిచ్చినట్లు రైతులు తెలిపారు. అయితే స్పెషల్ ఆఫీసర్ మాటనైనా సొసైటీ అధికారి పట్టించుకుంటారా..? నిర్లక్ష్యం వహిస్తారా..? వేచి చూడాల్సిందే..?**

## వంగవీటి మోహనరంగ వర్ధంతి

### అశ్వారావుపేటలో సేవా కార్యక్రమం



**అశ్వారావుపేట, మహా :** వంగవీటి మోహనరంగా వర్ధంతిని పురస్కరించుకుని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. సమాజంలో అణగారిన వర్గాలకు సహాయం చేయడం ముఖ్యమని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కట్టా శ్రీనివాసరావు, తాడేపల్లి రవి, బండారు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, నరాల శ్రీనివాసరావు, మద్దాల నాగేశ్వరరావు, చిన్నంశెట్టి సుబ్బారావు, బండి సురేష్, కోరసిక రామకృష్ణ, రాంబాబు, పసుపులేటి ఫణీంద్ర, తిరునాటి సంజయ్, వనమాల గోపాలకృష్ణ, రఘురాం, సత్తిబాబు, రాజశేఖర్, పసుపులేటి నరేష్, అయ్యప్ప, నరాల శంకర్, బండారు సాయి తదితరులు పాల్గొన్నారు.




## కూలీల నోట్లో మట్టి కొట్టిన మోడీ ప్రభుత్వం

**సత్తుపల్లి,మహా:** కేంద్రంలోని మోడీ సర్కారు కూలోల్ల నోట్లో మట్టి కొట్టింది. పార్లమెంట్లో విపక్షాల నిరసనల మధ్య వి.బి.జి రామ్ జి బిల్లు ఆమోదించటంతో పని పొందే రాజ్యాంగ హక్కును హరించింది అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకర్లపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ ఎదుట ఆ బిల్లు కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మంద బలాన్ని ఉపయోగించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంత పెత్తందారుల, కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా బిల్లును తీసుకొచ్చారన్నారు. రోజువారి వ్యవసాయ పనులు చేసే కూలీలు, పని కోసం మళ్లీ వరుస బాట పట్టే పరిస్థితి రానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యంత్రాలతో పనిచేసే పద్ధతిని అవసరాల ప్రతిపాదక మీద పనులు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే నిధులు ఇస్తామని, 40 శాతం డబ్బులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపటమేనని తెలిపారు. వ్యవసాయ సీజన్లో 60 రోజులు పని కల్పించొద్దని చెబుతూనే 125 రోజులు పని కల్పిస్తున్నట్లు మోసపు మాటలు చెబుతున్నారని విమర్శించారు. తక్షణమే ఈ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని కోరారు. సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా నిర్వహించే ఆందోళన, పోరాటాల్లో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి, దాట్ల రాంబాబు, ఆంగోతి చిట్టెమ్మ, కిట్టా లక్ష్మి, గోట్ల వసంతరావు, కొమరగిరి జయమ్మ, కృష్ణవేణి, షేక్ యాకుబ్ పాషా, బండి సత్యవతి, పొన్నూరు రాధా, షేక్ ఖాన్ అహ్మద్, వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక

## శ్రీ రామ అవతారంలో..



**బూర్గంపాడు (భద్రాచలం) మహా:** శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్సవాలు భద్రాచలం లో కన్నులపండుగగా సాగుతున్నాయి. రోజుకొక అవతారంలో భద్రాద్రి శ్రీ సీత రామా చంద్ర స్వామి వారు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా.. శుక్రవారం ఏడోవ రోజు శ్రీరామావతారంలో భక్తులకు భద్రాద్రి రామయ్య దర్శనం ఇచ్చారు. ఆలయం నుంచి బయలుదేరి.. చిత్రకూట మండపానికి ఆలయ అర్చకులు తీసుకువచ్చారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనానికి అనుమతించారు. రామనామ స్మరణతో భద్రాచలం మారి మోగిపోతుంది.

# నేడు చలో కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి

## ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జర్నలిస్టులకు పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారీ విషయంలో ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం జీఓను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. కలెక్టరేట్ ముందు జరిగే ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, డెస్క్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్ లు, ఫోటో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం



చేయాలనీ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్ హెచ్ 143)జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ కోరారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, మహా:** రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల శనివారం పర్యటన ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు. శుక్రవారం అనంతనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పనులను పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మండలం లోని అనంతనగర్ లో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ను మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆజయ్ తండా పంచాయతీ కార్యాలయం భవనం ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మోటాపురంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కావునా మంత్రుల పర్యటన ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, మేకల ఆర్జున్, కొమ్మినేని విజయ్బాబు, ఆనం వెంకటరెడ్డి, తోట సురేష్ పాల్గొన్నారు.

# పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

**నేలకొండపల్లి, మహా:** గొర్రెలు, మేకల పెంపంకదారులు ఆర్థిక స్వాలంభన సాధించాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. మండలం లోని రాయగూడెం లో శుక్రవారం ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు మూగ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం పెంపకందారుల కు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రైతు గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును త్రాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్కుమార్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు, కాళంగి వెంకన్న, బైరు లక్ష్మీనారాయణ, బోయిన రామనాధం, వీరబాబు, కోసూరి రాజాబాబు, తిరపయ్య, వెంకటనారాయణ, గిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మిస్ టీన్ ఇండియా 2025 విజేతగా ప్రీతి యాదవ్



**మహా,బూర్గంపాడు (భద్రాచలం):** రాజస్థాన్ రాష్ట్రంలో జైపూర్ లో జరిగిన ఫర్ ఎవర్ స్టార్ ఇండియా సీజన్ 5లో మిస్ టీన్ ఇండియా 2025 కిరీటం ప్రీతి యాదవ్ దక్కించుకున్నారు. భద్రాచలం పట్టణానికి చెందిన ప్రీతి యాదవ్ మిస్ టీన్ ఇండియా 2025 కిరీటం గెలుచుకొని భద్రాచలానికి రాగా భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు కలిసి ఆమెను అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఇమంది నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మన భద్రాచలానికి చెందిన యువతి ప్రీతి యాదవ్ మిస్ టీన్ ఇండియా 2025 కిరీటం గెలవడం అభినందనీయమన్నారు. యువతి యువకులు అందరూ చదువుతోపాటు క్రీడా, సాహిత్య, కళా పోషణ అన్నింటిలో ముందుండి భద్రాచలం ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు.

# జిసిసి ఆఫీసు స్థలం కబ్జా?

## అధికారులకు పట్టని షెడ్యూల్ ఏరియా చట్టం..





**భద్రాచలం, మహా:** భద్రాచలం నడిబొడ్డున భద్రాచలం ఏర్పడిన దగ్గర నుండి జీసీసీ కి సంబంధించిన ప్రభుత్వ భూమిని కొంతమంది రోడ్డు పక్కన మల్టీపర్పస్ కాంప్లెక్స్ వ్యాపారుల కోసం సునాసయంగా కబ్జా చేసుకుని శుక్రవారం ఆ యొక్క భూమిని జెసిపితో సదను చేస్తుండగా గోండ్వానా సంక్షేమ పరిషత్ బృందం అక్కడికి వెళ్లి జెసిపిని తక్షణమే వెళ్లగొట్టి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆ స్థలంలో గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు కూడా ఏర్పాటు చేశారని కబ్జాదారులు ఆ బోర్డును పీకేసినా అధికారులు ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసులు మాత్రం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే పంచాయతీ యంత్రాంగం మరియు పోలీస్ యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం మూకుమ్మడిగా దాడి చేసి గుడిసెలను పీకేసి ఆదివాసి నాయకులపై గతంలో భద్రాచలం పట్టణ శివారులో జరిగిందని ఆదివాసి నాయకులపై తప్పుడు కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో విడుదనేతరులు కబ్జా చేసి వ్యాపారాల కోసం ఎల్టిఆర్ 1/70 చట్టానికి వ్యతిరేకంగా బహుళ అంతస్తుల భవనాలు కడుతునా . ప్రభుత్వ భూములను ఆక్రమించినా భద్రాచలం పట్టణంలో ఉన్న రెవెన్యూ యంత్రాంగం గాని ఐటిడిఓ పిఓ గాని భద్రాచలం సబ్ కలెక్టర్ గాని. షెడ్యూల్ చట్టానికి న్యాయం చేయాలనే ఆలోచన లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వజ్జా నరసింహారావు ఆదివాసి అభ్యుదయ గిరిజన సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గోగ్గల రామకృష్ణ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం పినపాక మండల అధ్యక్షుడు కొమరం శ్రీను పాల్గొన్నారు..

# చర్చి అభివృద్ధికి రూ.1.లక్ష విరాళం

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని అమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చర్చి కి సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ రూ.1 లక్ష ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని అమ్మగూడెం లో శుక్రవారం చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రైస్తవ భక్తులకు, క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్చి నిర్వహాకురాలు వందన కు రూ. 1. లక్ష నగదు ను విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, క్రైస్తవు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత ఎడమ కంటి రోషి రెడ్డికి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ నివాసి ఎడమకంటి రోషిరెడ్డి మరణం పట్ల వారి పార్థివా దేహానికి పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు సారపాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన్నేదారి రమేష్ నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా సేవలు అందిస్తూ అకాలమరణం చాలా బాధాకరమని అన్నారు వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చర్ల,మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చర్ల మండల కార్యాలయం లో సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారత గడ్డమీద. సిపిఐ వందేళ్లు పూర్తి .చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ జరుగుతా ఉందని వందేళ్ల ప్రస్థానం ముగింపు ఉత్సవాలు. జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోంది అని.40. కమ్యూనిస్టు దేశాల నుండి. ప్రతినిధులు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ఈ ఎర్రజెండా అని అన్నారు. చెమటతో కార్మికుడి ఆయుధంగా రైతు గుండెల్లో న్యాయం కోసం నినదించినది ఎర్రజెండా అని, జైలు గోడలను తాకిన ధైర్యం,, ఆకలి తట్టుకొని సమానత్వం కోసం పోరాడిన జెండా ఎర్రజెండా అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీకి చరిత్ర ఉందని, వందేళ్ళ పోరాట వెలుగులు ప్రజల పక్షాన పోరాడి నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన నిలిచి వారి శాశ్వత శక్తిగా మారి నేటికీ పేదల పక్షాన నడుస్తున్న విప్లవ పయనం శతాబ్దం గడిచిన తగ్గలేదన్నారు. సరికొత్త అరుణ కాంతులు వెదజల్లుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అజేయంగా ఎర్రజెండాగా గర్వంగా ఎగురుతుందని, అణచివేతకు వ్యతిరేకంగా సమాజ నిర్మాణ లక్ష్యంగా నూతన ఉత్సాహంతో అడుగులు వేస్తున్న ది ఎర్రజెండా అని అన్నారు. వందేళ్ళలో అనేక పోరాటాలు నిర్వహించి దేశ ప్రజల కోసం ఉద్యమాల పోరాట నిర్మించి అనేక హక్కులను చట్టాలను సాధించిందని గ్రామ గ్రామాన ఇదే ఉత్సాహంతో ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు చేయడానికి ముందుకు వెళ్తామని, ఆ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ కుందని అన్నారు. కార్మిక చట్టాలు తీసుకురావటంలో సిపిఐ పాత్ర కీలకమైందని అన్నారు .భద్రాచలం డివిజన్లో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు భూపారాటాలు నిర్వహించి ఆ భూములను పేదల పరం చేసిన ఘనత సిపిఐకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ ,మండల కార్యదర్శి నూక పోతయ్య, సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ ,కార్యవర్గ సభ్యులు ఉపులూరి నాగరాజు, కోడి రెక్కల రాజారావు ,కట్టం నాగేశ్వరరావు ,చర్ల మండల ఆర్గనైజర్ ఎస్ కే జాకీ ర్ హుస్సేన్ కొమరం రమేష్. తిరుపతి వెంకటేశ్వర్లు గణపతి. కాకర్ల ఆనసూర్య,పయ్యావుల జయమ్మ. ఆండ్రూ వామన రావు. మడకం నానాజీ.లు. నరసింహారావు. సోది కన్నయ్య. తేజ రమణ,కుర్నపల్లిలో జరిగిన కార్యక్రమంలో కోటి ముత్యాలరావు చల్ల లక్ష్మీనారాయణ సర్పంచి శ్యామల తిరుపతిరావు ఉపసర్పంచ్ మడవి శ్రీను వార్డు మెంబర్లు శ్యామల అనంతరావు ఇరప రాజబాబు హిరప సాయిరాం శిరప సమ్మక్క బీరప్ప చిన్నరాజు బాబు తిరుపాల్సింగయ్య తిరుప గోపయ్య కోరంరాజు మడివి సతీష్ సుందరమేష్త దితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన చికెన్ ధరలు

- కేజీ చికెన్ ధర 280 నుంచి 300
- నాటు కోడి రూ.500 నుంచి రూ.600 కు విక్రయాలు
- పెరిగిన విక్రయాలు.. తగ్గని ధరలు.. మరింత పెరిగే అవకాశం

**కూసుమంచి, మహా:** చికెన్ ధరలు కొండెక్కాయి.. ఎవరు ఊహించని విధంగా ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.. కార్తీక మాసం లో ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలు, కార్తీక మాసం అయిపోయిన తరువాత రోజుకో తరహాలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతే కాకుండా గత వారం రోజుల నుంచి ధరలు మరింతగా పెరుగుతున్నాయి. వాతావరణ పరిస్థితుల ప్రభావమో, బ్రాయిలర్ కోళ్లు స్టాక్ లేకపోవడమే, పండుగలు వస్తున్న తరుణం ఏమో కానీ ధరలు మాత్రం అమాంతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ప్రజలు, చికెన్ ప్రియులు బెంబెలెత్తుతున్నారు. కార్తీక మాసంలో నెల రోజుల పాటు చికెన్ కు దూరంగా ఉన్న నాన్ వెజ్ ప్రియులు పెరుగుతున్న ధరలను చూసి వెజ్ వంటలకే పరిమితం కావాల్సి వస్తోంది. అలాగే చాలా మంది ధరలు పెరుగుతున్నప్పటికి చికెన్ మాంసం విక్రయాలు తగ్గడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు అమాంతంగా పెరుగుతున్నప్పటికి చికెన్ ప్రియులు, ప్రజలు కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

### కేజీ చికెన్ ధర రూ.300

గత వారం రోజుల నుంచి బాయిలర్, జుట్టుకోళ్లు, నాటు కోళ్ల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. వారం రోజుల క్రితం బ్రాయిలర్ కోడి కేజీ రూ.160 నుంచి రూ.180కి విక్రయాలు చేయగా, ప్రస్తుతం రూ.200 నుంచి 250 వరకు విక్రయాలు చేస్తున్నారు. అలాగే గత వారం రోజుల క్రితం స్కిన్ తో చికెన్ కేజీ ధర రూ.200 ఉండగా, ప్రస్తుతం ధర రూ.280 నుంచి రూ.320 వరకు విక్రయాలు చేస్తున్నారు. అలాగే గత వారం రోజుల క్రితం నాటు కోడి కేజీ రూ. 400 ధరల పలకగా, ప్రస్తుతం రూ.500 నుంచి రూ.600 వరకు విక్రయాలు చేస్తున్నారు. అలాగే జుట్టుకోడి గత నెల రోజుల క్రితం కోడి రూ.130 నుంచి రూ.150 వరకు విక్రయాలు చేయగా, ప్రస్తుతం రూ.250 నుంచి 280 వరకు విక్రయాలు చేస్తున్నారు.




అలాగే చికెన్ పకోడి, చికెన్ బిర్యాని, చికెన్ కర్రి ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున ధరలు పెరిగినప్పటికి ప్రజలు కొంత పెదవిరుస్తున్నప్పటికి చికెన్ కొనుగోలు చేస్తున్నారు.

### మరింత పెరిగి అవకాశం..?

**చికెన్ ధరలు రోజురోజుకు పెరుగుతుండగా, రాబోయే రోజుల్లో చికెన్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ఎగువ నుంచి ఎగుమతులు లేకపోవడం, గత కొద్ది నెలల క్రితం కోళ్లు రవాణా లేకపోవడంతో పాటు ప్రజలకు అత్యంత ఇష్టమైన క్రిస్మస్, డిసెంబర్ 31, ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి పండుగలు వరసగా వస్తున్న క్రమంలో చికెన్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. అదే జరిగితే గతేడాది కంటే ఈ ఏడాది వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. వ్యాపారులు కూడా నష్టపోయే అవకాశం ఉందంటున్నారు. చూడాలి.. చికెన్ ధరలు తగ్గుముఖం పడతాయా..? పెరుగుతాయా వేచి చూడాల్సిందే మరీ.?**

## పెరుగు ప్రసాద్ దంపతులకు ఘన సన్మానం..



**తల్లాడ, మహా:** వైరా మండల పరిధిలోని స్టేజి పినపాక గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెరుగు ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక చర్చి వద్ద అన్నదానాన్ని ఏర్పాటు చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంత ప్రజలు హాజరయ్యారు. అనంతరం పెరుగు ప్రసాద్ దంపతులకు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రంగా జనార్ధన్, కామినేని శ్రీనివాసరావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొరంపూడి మధు, పరుచూరి రామారావు, తన్నీరు నాగేశ్వరావు, తన్నీరు సత్యం, అనుములు వెంకటేశ్వరరావు, ఇనపనూరు రమేష్ ఇనపనూరి నాగార్జున కొత్తపల్లి అర్జున్ రావు, మంచినీళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.<

# యూరియా పంపిణీ కేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**చింతకాని,మహా:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగులవంచ వారిచే మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో యూరియా పంపిణీ కేంద్రాన్ని సర్పంచ్ కొమ్ము ప్రభు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ నాగులవంచ సిఈఓ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకుండా గ్రామంలోనే పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము ప్రభు,నాగులవంచ సొసైటి మాజీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరి రావు, తిర్లాపురం సర్పంచ్ వీరబాబు,డైరెక్టర్లు ఆళ్ల శ్రీనివాసరావు,నాదెండ్ల వెంకటరత్నం గ్రామరైతులు నరేశ్ బాబు,బద్రి కాశి, గోగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్‌కి ఎంపికైన కాంపల్లి సూర్య ప్రకాష్..



**తల్లాడ,మహా:** తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాంపల్లి సూర్య ప్రకాష్ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) వారు నిర్వహించె తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్ కి ఖమ్మం జిల్లా జట్టు తరుపున ఎపింకయ్యాడు. వరంగల్ లో కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్ లో ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే టోర్నమెంటులో ఆడనున్నాడు. జిల్లా జట్టుకు ఎంపిక అవ్వటం పట్ల నారాయణపురం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటి నుండి ఆటల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి జిల్లా జట్టుకు ఎంపీ కావడం హర్షనీయమన్నారు. నారాయణపురం గ్రామస్తులతో పాటు తల్లాడ మండల నాయకులు అతనికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి రాణించాలని ఆకాంక్షించారు.

# పేరుపల్లిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరంచైతన్యంతోనే సమాజాభివృద్ధి

**కారేపల్లి, మహా:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎన్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేరుపల్లిలో వారం రోజుల పాటు నిర్వహించిన శీతాకాల ఎన్ఎస్ఎస్ శిబిరం శుక్రవారం తో ముగిశాయి. వారం రోజుల పాటు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, ప్రజాచైతన్యం, వైద్యశిబిరాలు, ర్యాలీలు నిర్వహించారు. బాల్యవివాహాలు, ప్లాస్టిక్ వినియోగం, డ్రగ్స్ నియంత్రణపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ముగింపు సమావేశం ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి ఆధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈ.నారాయణరావు, ఎస్సై నవిత లు మాట్లాడుతూ ప్రజా చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టటంతో యువత కీలక భూమిక పోషించాలన్నారు. ఈసందర్భంగా వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. డాక్టర్ రాంబాబు అధ్వర్యంలో కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బానోత్ పద్మావతి, వైఎస్ఎంపీపీ రావూరి




శ్రీనివాసరావు, బానోత్ వీరభద్రం, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పీ.సుధారాణి, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే చిరకాలం గుర్తుంటుంది

## కారేపల్లిలో క్రిస్మస్ వేడుకలలో వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి, మహా:** సేవా మార్గమే చిరకాలం గుర్తుంటుందని, పదవులు అశాశ్వతమని కాదని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ అన్నారు. కారేపల్లిలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ప్రేమ విందు వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాభిష్టం అనుగుణంగా ఎన్నికల్లో నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా చేశారని ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు పాటుపడతానన్నారు. పాస్టర్ ఫెలోషిప్ అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ స్థలం మార్చి నెలాఖరు వరకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, ఎస్సై నవిత, సర్పంచ్‌లు మేదరి వీర ప్రతాప్(టోనీ),బానోత్ హీరోలాల్, భూక్య రంజిత్‌కుమార్, పాస్టర్స్ తన్నీరు మధుసూదన్, కుమార,్ జి.ప్రేమ్ కుమార్, విలియం కేరి, జాన్ ప్రకాష్, జేమ్స్ చాకో, బాలరాజు, జాన్ ప్రకాష్, బాబురావు, ప్రసాద్, బాలకృష్ణ, అఖిల్. కాంగ్రెస్



నాయకులు పగడాల మంజుల భానోత్ దేవ్లాయక,్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోత్ రామ్మూర్తి, నర్సింగ్ శ్రీనివాసరావు, ఎండీ.యాకూబ్ అలీ, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో నిజాయితీకి నిలువుటద్దం

**ఖమ్మం, మహా:** సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, ప్రజలకు సుపరిచితులైన రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) ఉప్పలపాటి ఉమామహేశ్వరరావు (70) శుక్రవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఒక నిబద్ధత గల అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయన మరణవార్త విన్న కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు పోలీసు వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. ఉప్పలపాటి ఉమామహేశ్వరరావు కి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో విడదీయలేని అనుబంధం ఉంది. తన సుదీర్ఘ సర్వీసులో అత్యంత కీలకమైన సమయాన్ని ఆయన ఖమ్మం జిల్లాలోనే గడిపారు. ముఖ్యంగా ఖమ్మం నగర ట్రాఫిక్ ఎస్సైగా ఆయన పనిచేసిన కాలంలో ట్రాఫిక్ నిబంధనల అమలులో చూపిన కఠినత్వం, క్రమశిక్షణ ఇప్పటికీ జిల్లా ప్రజలకు గుర్తుంటుంది. ఆ తర్వాత పాల్వంచ సీఐగా బాధ్యతలు నిర్వర్తించి శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారు. విధి నిర్వహణలో రాజీపడని నైజం, నిజాయితీ కలిగిన అధికారిగా ఆయన అటు ప్రజల్లోనూ, ఇటు శాఖా పరంగానూ విశేష గౌరవం సంపాదించుకున్నారు. ఆయన పనితీరును నేటికీ జిల్లాలోని పలువురు సీనియర్ అధికారులు ఆదర్శంగా భావిస్తుంటారు. రాష్ట్ర విభజన పరిణామాలు మరియు 610 జీవో అమలు నేపథ్యంలో, ఆయన తన ఉద్యోగ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి మార్చుకోవాల్సి వచ్చింది. బదిలీపై ఏపీకి వెళ్లిన తర్వాత కూడా ఆయన తన సమర్థతను చాటుకున్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) హోదాలో పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ పొందినప్పటికీ, ఆయన విశ్రాంత జీవితాన్ని సామాజిక అంశాల పట్ల అవగాహనతో, తోటివారితో కలివిడిగా గడుపుతూ అందరి మన్ననలు పొందారు. తీవ్రమైన కిడ్నీ సంబంధిత వ్యాధి కారణంగా మెరుగైన చికిత్స కోసం విజయవాడలో చేరిన ఆయన, ఆరోగ్యం క్షీణించడంతో శుక్రవారం కన్నుమూశారు. ఉమామహేశ్వరరావు మృతి పట్ల ఖమ్మం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, సహచర పోలీసులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటని పేర్కొంటూ, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# మున్నేరు వాగులో వలస కూలీ మృతదేహం లభ్యం

* బతుకుదెరువు కోసం వచ్చి.. విగతజీవిగా మారి.
* ఒడిశా బాలిక అనుమానాస్పద మృతి
* 17 ఏళ్ల బాలిక శవం గుర్తింపు.. హత్యనా? ఆత్మహత్యనా?

**ఖమ్మం, మహా:** పొట్టకూటి కోసం వేల మైళ్ల దూరం నుంచి వచ్చిన ఓ నిరుపేద బాలిక, చివరకు విగతజీవిగా మున్నేరు వాగులో తేలడం ఖమ్మం నగరంలో తీవ్ర కలకలం రేపింది. కన్నవారిని, కట్టుకున్న గూడును వదిలి కూలీ పనుల కోసం వచ్చిన ఆ బాలిక, అనూహ్య రీతిలో మరణించడం స్థానికులను కలచివేసింది.ఖమ్మం నగరంలోని ప్రకాశ్ నగర్ సమీపంలో ఉన్న మున్నేరు వాగులో శుక్రవారం నాడు ఒక విషాద సంఘటన వెలుగు చూసింది. వాగులో ఒక మృతదేహం తేలి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని వెలికితీశారు. మృతురాలు ఒడిశా రాష్ట్రానికి చెందిన 17 ఏళ్ల బాలిక జమామిగా గుర్తించారు. బతుకుదెరువు కోసం ఖమ్మం వచ్చి వలస కూలీగా పనిచేస్తున్న ఈ బాలిక, ఇలా నిర్జీవంగా పడి ఉండటం చూసి తోటి కూలీలు కన్నీరుమున్నీరవుతున్నారు.బాలిక మృతిపై పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన మరణమా లేక ఆత్మహత్యనా? అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు. అదే సమయంలో ఎవరైనా ఆమెను హత్య చేసి వాగులో పడేశారా అనే కోణాన్ని కూడా పోలీసులు కొట్టిపారేయడం లేదు. క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి



ఆధారాలు సేకరించింది. మృతదేహంపై గాయాల గుర్తులు ఉన్నాయా అన్న విషయాన్ని కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తే తప్ప మరణానికి గల అసలు కారణాలు తెలియవని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఆమె పనిచేస్తున్న ప్రదేశంలో తోటి కూలీలను, ఆమెకు తెలిసిన వారిని విచారిస్తున్నారు. ఒడిశాలోని ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ కేసు చిక్కుముడిని విప్పి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.





## సేవాభావం చాటుకున్న మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్

### వైద్యచికిత్స ఖర్చుల నిమిత్తం 40000/ ఆర్థిక సహాయం అందజేత

**బూర్గంపహాడ్ మహా:** సారపాక పట్టణ పరిధిలోని వైష్ణవిమిల్క్ష్ణమూర్తి చిన్న కుమారుడు సాయిఇటీవల శబరిమల యాత్ర ముగించుకుని తిరుగుప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో.. సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ గారు రూ!! 40000/ వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి*"మానవత్వం చాటుకున్నారు. వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది*ఈ కార్యక్రమంలో...*గుగులోతు రాంబాబు నాయక్, జార్పుల భద్రు, అజ్మీరా వెంకన్న,అంగోత్ కిషన్, భూక్యా ఏసు, గుగులోత్ విక్రమ్, అంగోత్ రఘు, తేజావత్ ప్రేమ్ కుమార్, గుగులోతు గణేష్, నూనావత్ రాజు, డేవిడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...!!

# కమ్మ మహాజన సేవా సంఘంలోని పేద విద్యార్థులకు చెక్కులు అందజేత

**మణుగూరు రూరల్, మహా :** మణుగూరు మండల కమ్మ మహాజన సేవా సంఘం లోని పేద విద్యార్థులు ముగ్గురికి తెలంగాణ రాష్ట్ర కమ్మ సేవా సంఘాల సమాఖ్య సహకారం తో స్కాలర్ షిప్ ఒక్కొక్కరికి 10వేల రూపాయల చెక్కులను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భముగా కమిటి గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య వారు ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని ప్రతి కమ్మ సంఘంలో ముగ్గురు విద్యార్థులకు ఆర్థిక చేయూత ఇస్తున్నందుకు మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సహాయాన్ని అయిన చేయుటకు కమిటీ సభ్యులు కృషి చేయడం అభినందనీయం అని తెలిపారు. కరాటి పోటీలలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం తో రజత పథకం సాధించిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన గుర్రం నివేదిత్ సాయి ని శాలువతో సత్కరించారు. సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు మాట్లాడుతూ ప్రతిభ కనపరిచే విద్యార్థులకు ప్రోత్సకం తో పాటు పేద విద్యార్థులకు ఆర్థికంగా



చేయూత ఇవ్వడానికి కమిటి సభ్యులు అందరూ ముందుటున్నారని , మునుముందు విద్యార్థులకు ఎలాంటి సహాయాన్ని అయిన చేయుటకు కమిటీ ముందుకొస్తుంది అని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉజ్వల భవిష్యత్ ని కలిగి వుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వీరపనేని చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్, కోశాధికారి మానుకొండ ఉమాకర్ మరియు కమిటీ సభ్యులు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**కారేపల్లి, మహా:** గ్రామాల్లో నిర్వహించే పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గిద్దవారిగూడెం సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి మండలం గిద్ద వారి గూడెం గ్రామపంచాయతీలో పశువైద్య సిబ్బంది పశువులకు నట్టల నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు యజమానులు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు.గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు. రైతులు విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు, పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో దేగల ఉపేందర్ వెటర్నరీ డాక్టర్ గోసి వంశీకృష్ణ వెటర్నరీ అసిస్టెంట్ వి ఏ ఎస్ ఇందిర పల్లపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం ఫైనాన్స్ మాఫియా ‘నయా దందా’

- అప్పు తీర్చినా దక్కని ఆస్తులు
- ఖమ్మంలో బరితెగిస్తున్న వడ్డీ వ్యాపారులు
- 14 కోట్ల భూమి స్వాహాకు కుట్ర
- రాజకీయ అండతో బాధితులపై దాడులు
- నాటి రంగనాథ్ మార్క్ ‘ఉక్కుపాదం’ మళ్ళీ అవసరమా?

**ఖమ్మం బ్యూరో, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలకే కాదు.. ఇప్పుడు ఆర్థిక నేరాలకు కూడా అడ్డాగా మారుతోంది. "అవసరానికి అప్పు ఇస్తాం.. ఆస్తి రాసివ్వండి.. తీర్చాక తిరిగి ఇస్తాం" అంటూ నమ్మబలికి, అమాయకుల ఆస్తులను మింగేస్తున్న 'ఫైనాన్స్ కొండచి లువలు' నగరంలో రాజ్యమేలుతున్నాయి. రిజిస్ట్రేషన్ పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందాలో తాజాగా 14 కోట్ల రూపాయల విలువైన భూమి చిక్కుకోవడం సంచలనం సృష్టిస్తోంది.

## మాయమాటలతో ‘మరణశాసనం’..

రిజిస్ట్రేషన్ పేరుతో మాయాజాలం *సాధారణంగా ఎవరైనా అప్పు తీసుకుంటే ఆస్తులను తాకట్టు పెట్టుకుంటారు. కానీ, ఖమ్మం నగరంలోని కొంతమంది ఫైనాన్సియర్లు కొత్త పంథాను ఎంచుకున్నారు. అప్పు ఇచ్చే ముందే సదరు ఆస్తిని తమ పేరు మీద 'సేల్ డీడ్' (అమ్మకం పత్రం) చేయించుకుంటున్నారు. "అప్పు తీర్చగానే మళ్ళీ మీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తాం" అని నమ్మించి ఒప్పందాలు చేసుకుంటున్నారు. తీరా అసలు, వడ్డీ కలిపి పైసా పైసాతో సహా చెల్లించిన తర్వాత.. సదరు ఫైనాన్సియర్లు తమ అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నారు. "ఆస్తి ఇచ్చేది లేదు.. మీ దిక్కున్న చోట చెప్పుకోండి" అంటూ బాధితులను నడిరోడ్డుపై నిలబెడుతున్నారు.

## 14 కోట్ల భూమిపై కన్ను..

తాజా సమాచారం ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన ఒక కుటుంబం తమ ఆర్థిక అవసరాల కోసం ఒక బడా ఫైనాన్సియర్‌ను ఆశ్రయించింది. తమకున్న 14 కోట్ల రూపాయల విలువైన భూమిని తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నారు. ఇటీవల బాధితులు అప్పు మొత్తాన్ని పూర్తిగా చెల్లించినప్పటికీ, సదరు ఫైనాన్సియర్ ఆ భూమిని తిరిగి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాడు. పైగా, అడిగితే బాధితులపైనే భౌతిక దాడులకు దిగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. "వెనుక బడా రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అనే అహంకారంతో బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు.

## భార్యల మెడలో తాలిబొట్లు లాక్కున్న చరిత్ర

సదరు ఫైనాన్సియర్ ఆగడాలు ఇక్కడితో ఆగిపోలేదు. గతంలో అప్పులు చెల్లించలేని బాధితుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించినట్లు రికార్డులు ఉన్నాయి. అప్పు వసూలు కోసం బాధితుల ఇళ్ళపై పడి, వారి భార్యల మెడలో ఉన్న తాలిబొట్లను సైతం బలవంతంగా లాక్కున్న హేయమైన చరిత్ర ఇతనిపై ఉంది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తి ఇప్పుడు రాజకీయ అండతో మరిన్ని అక్రమాలకు పాల్పడుతుండటం గమనార్హం.

## రంగనాథ్ లాంటి అధికారి మళ్ళీ రావాలి

గతంలో ఖమ్మం జిల్లా ఎస్పీగా పనిచేసిన ఏవీ రంగనాథ్ ఇటువంటి ఫైనాన్స్ మాఫియాపై 'ఉక్కుపాదం' మోపారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడుతున్న తరుణంలో, ఆయన స్వయంగా రంగంలోకి దిగి ఎందరో ఫైనాన్సియర్ల ఆటకట్టించారు. బాధితులకు వారి ఆస్తులను తిరిగి ఇప్పించి, పేదల పాలిట దేవుడిగా నిలిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో మళ్ళీ అలాంటి కఠినమైన చర్యలు అవసరమని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

## పోలీసుల నిమ్మకు నీరెత్తిన తీరు..

**బాధితులు తమ గోడును వెళ్ళబోసుకుంటూ పోలీసు కమిషనర్ కార్యాలయం మెట్లు ఎక్కినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బడా కాంట్రాక్టర్లు, అధికార పార్టీ అండదండలు ఉన్న నేతలు సదరు ఫైనాన్సియర్ వెనుక ఉండి చక్రం తిప్పుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని విచారణ జరిపితే, వేల సంఖ్యలో బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే మరికొంతమంది బాధితులు ఏకమై పోలీసు కమిషనర్‌ను కలవాలని నిర్ణయించుకున్నారు. ఖమ్మం పోలీసులు ఇకనైనా స్పందించి, ఈ ఫైనాన్స్ ‘రక్కసి’ నుండి సామాన్యులను కాపాడతారా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతారా? అన్నది వేచి చూడాలి.**

# నేడు మణుగూరులో బీఆర్ఎస్ అభినందన

## రేగా కాంతారావు పిలుపు



**పినపాక, మహా:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 27న మణుగూరులో భారీ అభినందన సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు.ఈ అభినందన సభ శనివారం ఉదయం 10 గంటలకు మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు జరగనుంది. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం* చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ,“గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు చూపిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనం. గెలిచిన ప్రతి సర్పంచ్, వార్డు సభ్యుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి అంకితమవ్వాలి” అని సూచించారు.అలాగే, ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ,“పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తప్పకుండా మరిన్ని అవకాశాలు వస్తాయి. పార్టీ మీ వెన్నంటే ఉంటుంది” అంటూ ధైర్యం నింపారు. ఓటమి పాలైన అభ్యర్థులు కూడా ఈ అభినందన సభకు హాజరుకావాలని ఆయన కోరారు.ఈ సభకు పినపాక నియోజకవర్గంలోని *అన్ని మండలాల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటీసీలు, ప్యాక్స్ తాజా మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, విద్యార్థి-యువజన నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ ముఖ్య నేతలు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు* పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.